నేడు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

ఇందిరామహిళాశక్తి సందర్భంగా పలు ప్రాంతాల్లో దారి మళ్లింపు

సిటీబ్యూరో, మార్చి 7(నమస్తే తెలంగాణ): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్ నగరంలో పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ జోయల్‌డేవిస్ ఒక ప్రకటనలో తెలిపారు. పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఇందిరామహిళాశక్తి కార్యక్రమం నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్ వైపు ఉన్న దారు ల్లో ఆంక్షలు విధిస్తున్నామని, మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 10 గంటలవరకు ఈ ఆంక్షలు వర్తిసాయని పేర్కొన్నారు. టివోలి క్రాస్ రోడ్స్ నుంచి ప్లాజా క్రాస్ రోడ్స్ వరకు మీటింగ్ సమయంలో రోడ్డు బంద్ చేస్తామని , వాహనదారులు పంజాగుట్ట–గ్రీన్‌ల్యాండ్స్–బేగంపేట–సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వరకు ట్రాఫిక్ ఆంక్షల సమయంలో ప్రయాణించవద్దని సూచించారు. చిలకలగూడ క్రాస్ రోడ్స్, ఆలుగడ్డబావి క్రాస్‌రోడ్, సంగీత్ క్రాస్‌రోడ్, వైఎంసీఏ క్రాస్‌రోడ్, ప్యాట్నీక్రాస్ రోడ్, ఎస్‌బీహెచ్ క్రాస్‌రోడ్, ప్లాజా, సీటీఓ జంక్షన్, బ్రూక్‌బాండ్ జంక్షన్, టివోలి జంక్షన్, స్వీకార్‌ఉప్‌కార్ జంక్షన్, సికింద్రాబాద్ క్లబ్, త్రిముల్‌ఘరీ క్రాస్‌రోడ్స్, తాడ్‌బంద్ క్రాస్‌రోడ్, సెంటర్‌పాయింట్, డైమండ్ పాయింట్, బోయిన్‌పల్లి క్రాస్‌రోడ్, రసూల్‌పురా జంక్షన్, బేగంపేట, పారడైజ్ జంక్షన్లలో అధికరద్దీ ఉండే అవకాశమున్నందున ప్రజలు మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఎంజీ రోడ్, ఆర్పీ రోడ్, ఏడీ రోడ్‌లలో ప్రయాణించవద్దని సూచించారు. ఆలుగడ్డ బావి , సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి వచ్చే ట్రాఫిక్‌ను సంగీత్ క్రాస్ రోడ్ వైపు క్లాక్ టవర్, ప్యాట్నీ, ప్యారడైజ్ మీదుగా మళ్లిస్తామని తెలిపారు. తుకారాంగేట్ నుంచి వచ్చే ట్రాఫిక్‌ను సెయింట్ జాన్స్ రోటరీ వైపు సంగీత్, క్లాక్ టవర్, ప్యాట్నీ, పారడైజ్ మీదుగా మళ్లిస్తామని, సంగీత్ క్రాస్ రోడ్స్ నుంచి బేగంపేట్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను వైఎంసీఏ నుంచి క్లాక్ టవర్‌వైపు ప్యాట్నీ, పారడైజ్, సీటీఓ, రసూల్‌పుర నుంచి బేగంపేటవైపుకు మళ్లిస్తామని చెప్పారు. బేగంపేట నుంచి సంగీత్ క్రాస్ రోడ్స్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను బలామ్‌రాయి, బ్రూక్‌బాండ్, టివోలి, స్వీకార్‌ఉప్‌కార్, వైఎంసీఏ, సెయింట్‌జాన్స్‌రోటరీ నుంచి సంగీత్‌వైపు మళ్లిస్తారు. బోయిన్‌పల్లి, తాడ్‌బంద్ నుంచి టివోలి వైపుకు బ్రూక్ బాండ్ మీదుగా సీటీఓ, రాణిగంజ్, టాంక్ బండ్‌మీదుగా మళ్లిస్తారు . కార్ఖానా, జేబీఎస్ నుంచి ఎస్‌బీహెచ్ ప్యాట్నీ వైపు వెళ్లే వాహనాలను స్వీకార్ ఉప్‌కార్ వద్ద వైఎంసీఏ, క్లాక్‌టవర్, ప్యాట్నీ మీదుగా టివోలి వైపు మళ్లిస్తారు. ప్యాట్నీ నుంచి వచ్చే వాహనాలను స్వీకార్‌ఉప్‌కార్ ఎస్‌బీహెచ్ వైపుకు రానీయమని, క్లాక్‌టవర్, వైఎంసీఏ, సీటీఓవైపు మళ్లిస్తారని తెలిపారు. ఆర్టీఏ త్రిముల్‌ఘరీ, కార్ఖానా, మల్కాజిగిరి, సఫిల్‌గూడనుంచి ప్లాజా వైపు వెళ్లే వాహనాలను టివోలి వద్ద స్వీకార్‌ఉప్‌కార్, వైఎంసీఏ, బలంరాయ్, సీటీఓ వైపుకు మళ్లిస్తామని జోయల్ డేవిస్ తెలిపారు. గ్రేటర్ ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.

ఎగ్ డోనర్స్ నుంచి..

చేతులు మారుతున్న లక్షల రూపాయలు..
కిలేడీ వందన ముఠాను కస్టడీలోకి తీసుకోనున్న రాచకొండ పోలీస్

పిల్లల విక్రయం దందాలోకి..

సిటీబ్యూరో, మార్చి 7 (నమస్తే తెలంగాణ): పుట్టిన ఒకటి, రెండు రోజుల్లోనే వేల కిలోమీటర్ల నుంచి పిల్లలను తీసుకొచ్చి ..అక్రమ విక్రయాలు చేపడుతున్న ముఠాలో కీలక నిందితురాలు వందనను ఇటీవల రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. పిరియేడ్స్ అయిన తరువాత మహిళల వద్ద నుంచి అండాలు(ఎగ్) డోనేషన్ చేయిస్తూ, వారికి కొన్ని డబ్బులు ఇచ్చి.. తాను ఈజీగా సంపాదించే మార్గాన్ని ఎంచుకున్న వందన... ఆ తరువాత పిల్లలను అక్రమంగా విక్రయించే దందాలోకి అడుగుపెట్టింది. ఈ పసిపిల్లలను గుజరాత్ నుంచి హైదరాబాద్‌కు తెచ్చి విక్రయిస్తున్న ముఠాలు, పిల్లలను కొట్టేస్తున్నారా? కొంటున్నారా? అనే విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అయితే ప్రాథమిక విచారణలో కీలక నిందితురాలు పోలీసులకు తాము పిల్లలను వారి తల్లిదండ్రుల వద్ద నుంచి కొంటున్నామని, కిడ్నాప్ చేయ డం లేదంటూ చెప్పుకొచ్చారు. ఈ మాటలను పోలీసులు పూర్తిస్థాయిలో నమ్మడం లేదు. దీంతో గతనెల 25న అరెస్టైయిన 11 మందిలో ముగ్గురు కీలక ఏజెంట్లను, తాజాగా అరెస్టైయిన వందనను కోర్టు అనుమతితో కస్టడీలోకి తీసుకొని విచారిస్తే ఈ అక్రమ పిల్లల విక్రయ ముఠాలకు సంబంధించిన పూర్తి సమాచారం వస్తుందని రాచకొండ పోలీసులు భావిస్తున్నారు.

అక్కడ వేలు... ఇక్కడ లక్షలు..

పిల్లలు పుట్టని మహిళలు అండాలు కొంటూ గర్భం దాలుస్తుంటారు. దీన్ని ఆసరాగా చేసుకున్న వందన.. పేదరికంతో ఉండే మహిళలను గుర్తించి, డబ్బు ఆశ చూపించి దవఖానాలకు తీసుకెళ్తుంది. అక్కడ వైద్యులతో మాట్లాడి డోనర్స్ నుంచి ఎగ్స్‌ను ఇప్పిస్తోంది. ఇందుకు రూ.5వేల నుంచి రూ.10 వేల వరకు వందన తీసుకుంటూ అందులో సగం ఎగ్ డోనర్లకు ఇస్తుంటుంది.

అలాగే.. పిల్లలకు జన్మనిచ్చిన తరువాత పెంచిపోషించే శక్తి లేనివారిని గుర్తించి.. వారి పిల్లలను తక్కువ ధరకు కొని, ఎక్కువ ధరకు ఇతర ప్రాంతాల్లో విక్రయించాలని వందన ప్లాన్ చేసింది. ఇందులో భాగంగానే సోషల్‌మీడియా ద్వారా హైదరాబాద్‌కు చెందిన పాత నేరస్థురాలు కృష్ణవేణిని పరిచయం చేసుకుంది. తాను పిల్లలను హైదరాబాద్‌కు పంపిస్తానని ఆడబిడ్డకు రూ. 1.5 లక్షలు, మగ బిడ్డకు రూ. 2.5 లక్షలు ఇవ్వాలని ఇద్దరి మధ్య బేరం కుదిరింది. అహ్మదాబాద్‌కు చెందిన సునీత సుమన్, సావిత్రి దేవిలు పిల్లలను హైదరాబాద్‌కు తెచ్చి కృష్ణవేణి గ్యాంగ్‌కు అప్పగిస్తుంది. అయితే ఇందులో వందన అసలైన తల్లిదండ్రులకు రూ.50వేల నుంచి రూ.60 వేలు మాత్రమే ఇస్తుంది. మిగతాదంతా ఆమె తీసుకుంటుంది. ఇదిలాఉంటే కృష్ణవేణి గ్యాంగ్ ఆడబిడ్డను రూ. 4 లక్షలు, మగ బిడ్డను రూ. 5 లక్షల వర కు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడయ్యింది.

పూర్తి నెట్‌వర్క్‌పై ఆరా..

వందన, కృష్ణవేణిలు నలుగురి పిల్లలను హైదరాబాద్‌కు తరలించడంతో పోలీసులు పట్టుకుని.. చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించారు. మల్కాజిగిరి ఎస్ ఓటీ ఇన్‌స్పెక్టర్ జానయ్య, చైనత్యపురి ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్ల బృందాలు గుజరాత్‌లో కీలక నిందితురాలైన వందనను పట్టుకున్నారు. పిల్లలను ఎక్కడి నుంచి తెచ్చారని విచారించడంతో తాము పిల్లలను పెంచే స్థోమత లేని తల్లిదండ్రుల నుంచి కొని, అవసరమైన వారికి విక్రయించామంటూ ప్రాథమికంగా వెల్లడించింది. అయితే గతంలోనూ మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇలాంటి ఘటన వెలుగులోకి వచ్చింది. అయితే దానికి మహారాష్ట్ర, ఢిల్లీతో సంబంధాలున్నాయి. గుజరాత్‌కు చెందిన వందనకు ఇతర ముఠాలతో సంబంధాలున్నాయా? అనే విషయంపై ఆరా తీస్తున్నారు. అలాగే పిల్లల అసలైన తల్లిదండ్రులు వద్దనుకుంటే, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలోనే నిబంధనల మేరకు దత్తత ఇచ్చే అవకాశాలున్నాయి. అయితే నిందితులను పోలీసులు కస్టడీలోకి తీసుకొని పూర్తి నెట్‌వర్క్‌పై ఆరా తీసిన తరువాతే ఈ కేసులో ఒక స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి.

21వ జాతీయ స్థాయి ఓపెన్ టెన్నిస్ పోటీలు షురూ ..

బంజారాహిల్స్, మార్చి 7: హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ అసోసియేషన్ (హోట)– జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో 21వ జాతీయ స్థాయి ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలు శుక్రవారం ఉదయం జూబ్లీహిల్స్ క్లబ్‌లో ప్రారంభం అయ్యాయి. నగర పోలీస్ కమిషనర్ సీవీ అనంద్ ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. హైదరాబాద్‌తో పాటు దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన 425 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో టెన్నిస్ క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించేందుకు 21 ఏళ్ల క్రితం హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ అసోసియేషన్‌ను ప్రారంభించారన్నారు. ప్రస్తుతం దేశంలోని పలు ప్రాంతాల నుంచి క్రీడాకారులు వచ్చి ఈ టోర్న మెంట్‌లో పాల్గొంటున్నారని.. ఇలాంటి టోర్నమెంట్‌లతో స్థానిక ఆటగాళ్లకు మంచి అనుభవం వస్తుందన్నారు. హోట ఆధ్వర్యంలో ప్రతియేటా ఇలాంటి పోటీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ అధ్యక్షుడు కె.సురేందర్ రెడ్డి, కార్యదర్శి కిలారు రాజేశ్వర్ రావు, హోటా అధ్యక్షుడు నంద్యాల నరసింహా రెడ్డి, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 9 మంది టెన్నిస్ క్రీడాకారులను సత్కరించారు.

జాతీయ స్థాయి ఓపెన్ టెన్నిస్ టోర్నీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, తదితరులు

వివాహేతర సంబంధానికి

అడ్డుగా ఉందని..

అక్కను చంపేసిన చెల్లి.. సహకరించిన ప్రియుడు
నగల కోసం ప్రియురాలి తల్లిని హత్యచేసిన వైనం

ఉస్మానియా యూనివర్సిటీ/ జవహర్‌నగర్, మార్చి 7: వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందని సొంత అక్కనే ప్రియుడి సహాయంతో ఓ చెల్లి మట్టు పెట్టింది. ఆ ప్రియుడే నగల కోసం ప్రియురాలి తల్లిని దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటనలు లాలాగూడ, జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో చోటుచేసుకున్నాయి. పోలీసుల వివరాల ప్రకారం.. నార్త్ లాలాగూడ ప్రాంతానికి చెందిన సుశీలకు నలుగురు సంతానం. జ్ఞానేశ్వరి(45), లక్ష్మి (40), ఉమామహేశ్వరి(35) ముగ్గురు కూతుళ్లు , శివ(37) కుమారుడు. వీరిలో ఎవ్వరికీ వివాహం జరగలేదు. పెద్ద కుమార్తె జ్ఞానేశ్వరికి మానసికస్థితి సరిగ్గా ఉండేది కాదు. చిన్న కూతురు ఉమామహేశ్వరి లాల్‌బజార్‌లో కాల్ సెంటర్ ఉద్యోగిణి. కుమారుడు శివ అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాడు. కొన్నేళ్ల క్రితం సుశీల భర్త అనారోగ్యంతో మృతి చెందడంతో అతని రైల్వే ఉద్యోగం రెండో కూతురు లక్ష్మికి వచ్చింది. 2018 వరకు వీరందరూ లాలాగూడలోని రైల్వే క్వార్టర్స్‌లోనే ఉండేవారు. ఆ తరువాత జవహర్‌నగర్ పోలీసే స్టేషన్ పరిధిలోని కౌకూర్ లో ఇల్లు కట్టుకొని సుశీల, కూతురు ఉమమహేశ్వరి, కోడలు శ్రవంతితో కలిసి ఉంటున్నది. లక్ష్మి లాలాగూడ వర్క్‌షాప్‌లో ఉద్యోగం చేస్తుండడంతో అక్క జ్ఞానేశ్వరితో రైల్వే క్వార్టర్స్‌లో ఉంటుంది. జవహర్ నగర్ ప్రాంతానికి చెందిన అరవింద్(45)తో వీరి కుటుంబానికి పరిచయం ఉంది. ఈ క్రమంలో లక్ష్మికి అరవింద్‌కు వివాహేతర సంబంధం ఏర్పడింది. కాగా.. ఈ నెల 6న సాయం త్రం 7 గంటల సమయంలో అరవింద్ జవహర్‌నగర్‌లోని లక్ష్మి తల్లి ఇంటికి వెళ్లి ఆమెతో గొడవ పెట్టుకున్నాడు. ఈ క్రమంలో తల్లి సుశీల అక్కడికక్కడే మృతి చెందడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. కూతురు ఉమా మహేశ్వరి ఇంటికొచ్చే సరికి తల్లి చనిపోయి ఉండడంతో సీసీ కెమెరాలు పరిశీలించి.. తల్లి సుశీలను అరవింద్‌కుమార్ అనే వ్యక్తి చీరతో మెడకు బిగించి ఊపిరాడకుండా నోట్లో గుడ్డలు కుక్కి చంపి, మూడున్నర తులాల బంగారు నగలు ఎత్తుకెళ్ళాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న లాలాగూడ పోలీసులు శుక్రవారం విచారణ నిమిత్తం లక్ష్మి ఇంటికి రాగా అవాక్కయ్యే మరొక నిజం పోలీసులకు తెలిసింది. తమ సంబంధానికి అడ్డు ఉన్నదని అక్క జ్ఞానేశ్వరిని రెండ్రోజుల క్రితం చంపి సంపులో మూటకట్టి పడేసినట్లు లక్ష్మి వెల్లడించింది. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సంపులో ఉన్న మృతదేహాన్ని వెలికితీయగా సదరు మృతదేహం పూర్తిగా డీకంపోజ్డ్ స్టేజ్‌లో ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. అయితే, లక్ష్మిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ఆమెను వెంటబెట్టుకొని అరవింద్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి

స్థలం విక్రయం

8 మంది అరెస్ట్, పరారీలో మరికొందరు

బండ్లగూడ, మార్చి 7 : నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూమిని విక్రయించిన కేసులో 8 మందిని రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మరికొందరు పరారీలో ఉన్నారు. రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ వెల్లడించిన వివరాల ప్రకారం.. సోమాజిగూడకు చెందిన వినీతా చౌదరికి గండిపేట మండలం, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పద్మశ్రీ హిల్స్ లో 600 చదరపు గజాల స్థలం ఉంది. ప్రస్తుతం ఆమె చెన్నైలో నివాసం ఉంటున్నారు. ఇక్కడే ఉన్న గుండాడ నాగేశ్ అనే బ్రోకర్‌తో పరిచయం ఏర్పడగా తరచూ తమ ప్లాటు యొక్క విలువను తెలుసుకుంటూ ఉంది. దీంతో నగేశ్.. మరో బ్రోకర్ జీసస్ ఇమ్మానియేల్ తో కలిసి ఆ ప్లాట్‌ను విక్రయించేందుకు నకలీ డాక్యుమెంట్‌ను సృష్టించారు. దీనిని 2024లో నాగోల్‌లో ఉండే సుభాషిని అనే మహిళకు విక్రయించారు. తదనంతరం ఫిబ్రవరి 17, 2025న ధ్రువంతీర కన్‌స్ట్రక్షన్ కు చెందిన శ్రీనివాస్ రెడ్డి, భరత్ రెడ్డి లకు నాలుగు కోట్ల 26 లక్షలకు అమ్మేశారు.. దీనికి వల్లి అనే వ్యక్తి మధ్యవర్తిగా వ్యవహరించారు. వాళ్లు న్యాయపరమైన అభిప్రాయం కోసం న్యాయ నిపుణులతో కలిసి పరిశీలించగా నకిలీ బాగోతం బయటపడింది. వినీతా చౌదరి, శ్రీనివాస్ రెడ్డి , భరత్ రెడ్డి ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టి నిందితులు ఇమ్మానియేల్, నాంపల్లి దివాకర్ వర్మ, సుభాషిని, నాగేశ్, దగాని పుష్పకుమారి, చంద్రమోహన్, అనిల్, వల్లి లను అరెస్టు చేయగా రోహన్, అలెక్స్, శివరాజ్, శ్రేయ, ఇతరులు పరారీలో ఉన్నారు. అరెస్ట్ అయిన వారి నుంచి ఒక కోటి 69 లక్షల రూపాయల నగదు, ఫార్చునర్ కారు, ఎక్స్‌యూవీ 700 కారు, ఎస్ క్రాస్ కారు, 7 సెల్‌ఫోన్‌లను, ఫోర్జరీ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకు న్నారు

డీసీపీలుగా శిల్పవల్లి, ఆక్షాంశ్ యాదవ్

సిటీబ్యూరో, మార్చ్7(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ కమిషనరేట్‌లో సెంట్రల్‌జోన్ డీసీపీగా కె.శిల్పవల్లిని, రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లోని యాదాద్రి –భువనగిరి జోన్ డీసీపీగా ఆక్షాంశ్ యాదవ్‌ను నియమిస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

నేడు మహిళా దినోత్సవం సందర్భంగా 5కే రన్

సిటీబ్యూరో, మార్చ్ 7(నమస్తే తెలంగాణ): అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ విమెన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ యాక్షన్ 2025 పేరిట 5కే రన్ నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. శనివారం ఉదయం ఆరుగంటలకు పీపుల్స్ ప్లాజా నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి లు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా జంబా డ్యాన్స్, ఫన్ ఈవెంట్స్‌తో పాటు 2కే రన్, 5కే రన్‌లు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ఉద్యోగినులు, మహిళలు, అందరూ పాల్గొనవచ్చని సీపీ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-329208

EDUCATION

★Graduate Marine Engineer (GME) One Year Residential DG Shipping. Placement Assured. Elig: B.Tech (Mech). RLINS Madurai. Contact for Admissions: 9848510223. NT-09463

BUSINESS

★Loans for Business, Corporate and Individual (Secured, Unsecured, Fund Based and Non-Fund Based). We also clear the CIBIL issues. www.scorescape.in, Mobile: 7416246847. NT-09461

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329213

★మీ బంగారం మణప్పరం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్. NT-330701

TOURS & TRAVELS

★09/03/25: 8 జ్యోతిర్లింగాలు, 4 ద్వారకలు, సముద్రంలో శివలింగాలు (గుజరాత్); షిర్డీ: 14రో, 23యా; *07/04: రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం 23యా, 10రో; *21/05 పూరి, కోణార్క్, గిరిజాదేవి 8రో, 11యా. భాస్కరరావు, Ph: 9848486847. NT-327495

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329032

WATER PROOFING

★శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. NT-329018

MULTIPLE EARNINGS

★Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672. NT-327481

RENTAL

★Luxurious 2550 Sft. 3BHK Fully Furnished Flat for Rent @ Rd.No. 36, Near Metro Piller 1679, Jubilee Hills, 4 A/Cs, 4 Geysers, 2 Car Parkings. Ph: 9246157358, 9908768148. NT-330582

PLOT FOR SALE

★Plots For Sale @ Aushapur -1018 Sq.yds. And Kalyanpuri -250, 395, 150 Sq.yds. Contact: 9182532428. NT-1868

★ఘట్‌కేసర్ మున్సిపల్ కార్పొరేషన్‌కి అతి దగ్గరలో ఔషాపూర్, మహాదేవపూర్ & AIIMS హాస్పిటల్ వద్ద ఇళ్లు కట్టుకొనే HMDA Plots అతి తక్కువ ధరలో కలవు. Ph: 9704695889. NT-330555

★శ్రీశైలం హైవే ఫ్యూచర్ సిటీ, ఫాస్ట్‌గా డెవలప్‌మెంట్ చెందుతున్న హైవే దగ్గర 8 లక్షలకే 200 గజాల ప్లాట్. సంప్ర॥ 9396882299. NT-329051

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 లక్షకే 121 చ॥ గజాల ప్లాట్ నారాయణఖేడ్‌లో మామిడి, బత్తాయి మొక్కలతో EMI కలదు. Cont: 8500664291. NT-329219

HOUSE FOR SALE

★Old House 266 Sq.yrds., Nort-West Corner, 30 Ft. x 20 Ft. Road at Pebbair Muncipality for Sale. 9700678568. NT-09462

WANTED TEACHERS

★Req. Teachers Academics: Principals, V.P's, PGT, TGT, Primary & KG for all Subjects, Non-Academic Librarian, Music & Dance Master, H.R., Sports Coaches, Drivers & Transport Incharge. Walk in on 8th & 9th Mar. Sloka The School, Balapur X Road. Ph: 7071001222. NT-330708

CHANGE OF NAME

★I, KESIDI EKAVA REDDY, S/o. Kesidi Veera Reddy, R/o. 2-17-127/117, Raghavendra Nagar, Near St. Gabriel High School, Hyderabad-500 039, Telangana. Before My Name was KESIDI EKAVA REDDY. Now, I Changed My Name as KESIDI YAKUB REDDY for all purposes. NT-00035

CHANGE OF NAME

★I, DHANGARI KRISHITHA REDDY, D/o. Dhanagari Durga Reddy, R/o. H.No. 1-5, Kardanoor(V), Patancheru Mandal, Sangareddy District (Medak), Telangana-502 300, hereby solemnly affirm that: I have Changed My Name from DHANAGARI DURGA REDDY to *DHANAGHARI KRISHITHA REDDY*. NT-330709

★I, MEENA NEE JAYASHRI SUDHAKAR PALDEWAR, have Changed My Name as JAYASHREE SUDHAKAR PALDEWAR, R/o. Solitaire Pride, Flat No. 210, Kousalya Colony, Bachupally-500 118, Telangana. నేను, మీనా నీ జయశ్రీ సుధాకర్ పాల్దేవార్, నా పేరును జయశ్రీ సుధాకర్ పాల్దేవార్ అని మార్చుకున్నాను. Effect-Date: 06-03-2025. NT-330653

★I, VED PRAKASH MITTAL, S/o. Lachman Dass, R/o. 3-4-174/AF/116, Villa No. 116, Ambience Fort, Attapur, R.R. Dist., TG-048. Changed My Name as from VED PRAKASH MITTAL to VED MITTAL. NT-330600

★I, K.RAMESH KUMAR (Old Name), S/o. Chogalal Choudhary, R/o. H.No. 3-26, Near D-Mart, Ramachandrapuram, Sangareddy Dist., Hyderabad, Telangana. Hereby declare that, I have Changed My Name as RAMESH KUMAR CHOUDHARY (New Name). NT-330599

★I, K.MOHINI DEVI (Old Name), W/o. Ramesh Kumar Choudhary, R/o. H.No. 3-26, Near D-Mart, Ramachandrapuram, Sangareddy Dist., Hyderabad, Telangana. Hereby declare that, I have Changed My Name as MOHINI DEVI CHOUDHARY (New Name). NT-Jella

★I, K.RITHIKA CHOUDHARY (Old Name), W/o. Narender Choudhary, R/o. H.No. 30-1597/3/2, Chandragiri Colony, Malkajgiri, Hyderabad, Telangana. Hereby declare that, I have Changed My Name as RITHIKA CHOUDHARY (New Name). NT-Jella

★I, PERAM ESTHERU, W/o. Late Peram Srinivasa Rao, R/o. H.No. 1-60/30/69/134, Anjaiah Nagar, Gachibowli, Serilingampally, R.R. Dist-32. I have Changed My Adopted Child's Name from RAGHAVI to PERAM ANGEL, henceforth will be known as PERAM ANGEL. NT-331017

★I, CHAKALI BALAKRISHNA, S/o. Chakali Chinna Balanna, Aged about 33 yrs., R/o. Plot No. 1026, Flat No. 202, Vyjanthi Residency, Near DAV Public School, Matrusri Nagar, Miyapur, Serilingampally, Hyderabad, T.S-500 049. Changed My Name as CHAKALI BALAKRISHNA to GANGARAPU BALAKRISHNA for all purposes. NT-331017

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు మలభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
ఎబీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

రోడ్డు ప్రమాదంలో మాజీ కార్పొరేటర్ కుమారుడు మృతి

మలక్ పేట, మార్చి 7: రోడ్డు ప్రమాదంలో ఓ మాజీ కార్పొరేటర్ కుమారుడు మృతి చెందాడు. ఈ సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకా రం.. మూసారాంబాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి కుమారుడు కనిష్క్ రెడ్డి(19) టెక్ మహీంద్రా కళాశాలలో బీటెక్ సెకండియర్ చదువుతున్నాడు. గురువారం రాత్రి జూబ్లీహిల్స్ లోని తన స్నేహితుని ఇంట్లో ఫంక్షన్‌కు హాజ రై తిరిగి బెంజ్ కారులో వస్తున్నాడు. పెద్ద గోల్కొండ తుక్కుగూడ మధ్యన ఓఆర్ఆర్ ఎగ్జిట్ వద్ద ఆగి ఉన్న ట్రాలీ లారీని వెనుక వైపు నుంచి ఢీ కొట్టాడు. దీంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న శంషాబాద్ పోలీసులు ఘటనా